01ATP12F_01ATP12F.qxd 12-05-2025 PM 11:14 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 13 మే 2025 పేజీలు : 04

హెలికాప్టర్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని విచారించిన పోలీసులు

- చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో విచారణ
- నేడు విచారణకు రానున్న పైలెట్ అనిల్ కుమార్
- ఇప్పటికే విచారణకు హాజరైన కో పైలట్
- విచారణ పూర్తి అయిన తర్వాత మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి
- కేసు విచారణ పచ్చ మీడియా తప్పుదోవ పట్టిస్తోందని మాజీ ఎమ్మెల్యే ఆక్రోశం
- లింగమయ్య హత్య కేసులో పరిటాల శ్రీరామ్‌పై ఎందుకు కేసు పెట్టలేదని నిలదీత

సికెపల్లి మండల కేంద్రంలో పోలీసు విచారణకు హాజరవుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో గత నెల ఎనిమిదో తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో హెలికాప్టర్‌పై దాడి జరిగిన కేసులో వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. చెన్నై కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఉదయం 3 గంటల పాటు పోలీసుల విచారణకు హాజరయ్యారు. చెన్నేకొత్తపల్లి సిఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీస్ విచారణ జరిగింది. వైసీపీ కార్యకర్తలు, అభిమానులు దూసుకు రావడం వల్ల వైఎస్ జగన్ ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న విషయం హెలికాప్టర్ దాడి కేసులో ఇప్పటికే హెలికాప్టర్‌కు సంబంధించిన సంస్థకు, పైలెట్, కో పైలెట్‌కు పోలీసులు నోటీ నోటీసులు జారీ చేయగా గతంలో హెలికాప్టర్ సంబంధించిన సంస్థ ఒక న్యాయవాది ద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఇదే సమయంలో కో పైలట్ కూడా విచారణకు హాజరై పోలీసుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు. అయితే గతంలో పోలీసు విచారణకు హెలికాప్టర్ పైలెట్ అనిల్ కుమార్ హాజరు కాలేదు. మళ్లీ రెండోసారి పైలట్ పోలీసులు నాటి నోటీసులు జారీ చేయగా మంగళవారం రోజు విచారణకు హాజరవుతున్నట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో పైలట్ విచారణ పూర్తయితే ఈ కేసు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని మరోసారి అవసరం అయితే పిలుస్తామని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా సోమవారం రోజు చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. పోలీసు విచారణ పూర్తయిన తర్వాత స్టేషన్ బయట మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మీడియాతో ఏమన్నారంటే.... హెలికాప్టర్ వద్ద జరిగిన సంఘటనలో నా ప్రమేయం ఏమీ లేదు.

సికెపల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారణ ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

నేను జనాన్ని అదుపు చేయడానికి ప్రయత్నించాను. పోలీసుల భద్రతా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే నా పై కేసులు నమోదు చేశారు. వైసీపీ అధినేత జగన్‌కు భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారు. దీనిని మేము ప్రశ్నిస్తే మా పై కేసులు పెట్టారు అని ప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. తమనేత వైఎస్ జగన్ పర్యటన కోసం రామగిరి మండలంలో హేలిప్యాడ్ ఏర్పాట్లు నేను పర్యవేక్షించలేదని, ఇందుకోసం పోలీసుల అనుమతిని కూడా నేను కోరలేదని ఆయన చెప్పారు. హెలికాప్టర్‌పై అభిమానులు చొచ్చుకు వచ్చే సమయంలో డీఎస్పీ దగ్గరున్నా మైకు తీసుకొని నేనే కంట్రోల్ కూడా చేశానని, అయితే నేనే రెచ్చగొట్టినట్టు పోలీసులు నాపై కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. సికేపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీసుల విచారణలో మొత్తం 102 ప్రశ్నలు అడిగారు అని, అన్నింటికీ సమాధానం చెప్పాను అని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పారు. మొత్తం మీడియా, పోలీసులు పాపిరెడ్డి పల్లెలో జరిగిన కురుబ లింగమయ్య హత్యను పక్కదారి పటిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చ మీడియా ఈ కేసును సైడ్ ట్రాక్ చేస్తోందని, లింగమయ్య హత్య సంఘటనను, పక్కనపెట్టి హెలికాప్టర్ ఘటనని చూపిస్తోందని ఆయన ప్రశ్నించారు. మీడియానే అన్నీ డిసైడ్ చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెలికాప్టర్‌పై దాడి కేసులో హైకోర్టు 41ఎ నోటీసులు ఇచ్చి విచారించమని చెప్పింది అని , అయితే నన్ను అరెస్ట్ చేయమని, లాక్కురండి అని చెప్పారని మీడియాలో ప్రచారం చేశారని ఆయన ఆక్రోసం వెళ్ళగక్కారు. అసలు లింగమయ్య హత్య పరిటాల శ్రీరామ్ పై ఎందుకు కేసులు పెట్టలేదని ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. లింగమయ్య హత్య జరిగిన తర్వాత శ్రీరామ్ విదేశాలకు పారిపోయాడు అని, చంద్రబాబు హయాంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా ఆయన ప్రశ్నించారు.

బెడిసి కొట్టిన టిడిపి వ్యూహం

- కోరం లేక అవిశ్వాస తీర్మానం వాయిదా - ఫలించిన వైసీపీ ఎత్తుగడ

హిందూపురం మే 12 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీకి చెందిన హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ జేబీవుల్లాపై తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి కౌన్సిలర్లు ఎవరు హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం మున్సిపాలిటీలో 38 మంది కౌన్సిలర్ స్థానాల్లో సైకిల్ గుర్తుపై ఆరుగురు కౌన్సిలర్లు మాత్రమే గెలుపొందగా ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సమయంలో వైసీపీకి చెందిన 13 మంది పార్టీ ఫిరాయించి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఫిరాయింపుదారులకు లక్షలాది రూపాయలు ఇవ్వడం, విహార యాత్రలకు ఇతరత్రా వాటికి మొత్తం రూ. 2 కోట్ల వరకు ఖర్చయిందని అప్పట్లో ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. విమర్శల సంగతి అలా ఉంచితే తెలుగుదేశం పార్టీ ఛాలెంజ్ గా తీసుకోవడంతో ఎమ్మెల్యే, ఎంపీ ఎక్స్ అఫిషియో హోదా ఓటుతో మొత్తం 23 మంది సభ్యుల మద్దతుతో డిఇ రమేష్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. చైర్మన్ స్థానమే కైవసం చేసుకున్నాం.. ఇక వైస్ చైర్మన్లు తీసుకోవడం సునాయాసమే అనుకున్న టీడీపీ వైస్ చైర్మన్

మీడియాతో ఎన్నికల అధికారి ఆనంద్

జేబీవుల్లా పై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టింది. సోమవారం దీనిపై ప్రత్యేక సమావేశం ప్రిసైడింగ్ అధికారి, ఆర్డిఓ ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయింది. చైర్మన్ ఎన్నిక సమయంలో వైసిపికి చేదు అనుభవాలు ఉండడంతో వైస్ చైర్మన్ ఎన్నిక విషయాన్ని సవాల్ గా తీసుకుంది. ఆ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి నేతృతంలో వైసిపి కౌన్సిలర్లు అందరూ అవిశ్వాస తీర్మానం సమావేశానికి గైర్ హాజరు కావాలని వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయం సక్సెస్ అయింది. సమావేశం నిర్వహించాలంటే మున్సిపల్ ఆక్ట్ ప్రకారం కనీసం 26 మంది కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉంటుంది. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, ఫిరాయింపుదారులతో కలిపి మొత్తం 21 మంది సభ్యుల బలం మాత్రమే ఉండగా కావలసినంత సభ్యుల సంఖ్యా బలం లేకపోవడంతో సమావేశం వారు కూడా సమావేశానికి హాజరు కాలేదు. ఉదయం 11 గంటల నుంచి 11:30 వరకు వేచి చూసిన ప్రిసైడింగ్ అధికారి మరో అరగంట సమయం కూడా ఇచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు అదే పరిస్థితి ఉండడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపుతామని అన్నారు. ఇదిలా ఉండగా వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలన్న ఆలోచన చేసేముందు సాధ్య సాధ్యాలను పరిశీలించకుండా సరైన ప్లాన్ చేయకుండా టిడిపి వేసిన ఎత్తుగడ బెడిసి కొట్టిందని ఆ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. మరోసారి అవిశ్వాస తీర్మానానికి టిడిపి వెళ్తుందా లేక ఇంతటితో ఈ ప్రయత్నాలు ఆపేస్తుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కలిగిస్తోంది.

మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య గుండెపోటుతో కన్నుమూత

-కర్నాటక రాష్ట్రంలోని కంప్లి కొట్టాలలో తుదిశ్వాస విడిచిన సీనియర్ నేత -కాంగ్రెస్ పార్టీ తరపున 1977, 1980లో రెండు సార్లు ఎంపిగా ఎన్నిక

గుండెపోటుతో మృతి చెందిన మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య భౌతిక కాయం

మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త

అనంతపురం మాజీ పార్లమెంటు సభ్యులు, సాగునీటి రంగ నిపుణులు దరూరు పుల్లయ్య (86) గుండె పోటుతో సోమవారం మధ్యాన్నం కన్నుమూశారు. కంప్లి కొట్టాలగ్రామంలోగల తమ పంటపొలాలను చూడటానికి వెళ్లి అక్కడే గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు. ఆయన స్వగ్రామం ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం. ఆయనకు భార్య దరూరు సత్యవతి, కుమారుడు దరూరు రమేష్ (ఛాయాపురం గ్రామం మాజీ సర్పంచ్), ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. చాలా కాలంగా ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. దరూరు పుల్లయ్య 1939 జూన్ 20న మద్రాసు ప్రెసిడెన్సీలో జన్మించారు. చెన్నైలోని లయోలా కళాశాలలో చదువుకున్నారు. మద్రాసు న్యాయ కళాశాలలో న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన 1977, 1980లో రెండుసార్లు 6వ, 7వ లోక్‌సభకు అనంతపురం నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. 1994లో కాంగ్రెస్ పార్టీ తరపున ఉరవకొండ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ చేతిలో ఓడిపోయారు. కొన్ని సంవత్సరాల తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటూ ప్రత్యేక వర్గాన్ని నిర్వహించారు. సాగునీటి రంగంపై అపారమైన అనుభవం కల్గిన దరూరు పుల్లయ్య రాష్ట్రంలోని ప్రధానమైన జలాశయాలు, ప్రాజెక్టులు వాటి పుట్టుపూర్వోత్తరాలపై అనేక అధ్యయనాలు చేశారు. కరువు పీడిత రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కరువును, వెనుకబాటు తనాన్ని రూపుమాపడానికి ప్రభుత్వాలకు ఎంతో విలువైన సలహాలు, సూచనలు చేసి అనేక ఉద్యమాల్లో సైతం పాల్గొని తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకంకు అమలుకు ఆయన కృషి చేశారు. జిల్లా అభివృద్ధి కోసం పార్టీలు పక్కనబెట్టి కమ్యూనిస్టు యోధులు వి.కె.ఆదినారాయణరెడ్డితో కలిసి పనిచేశారు. వి.కె మరణానంతరం వి.కె.ట్రస్టు ఏర్పాటు చేయడంతోపాటు ఆయన పేరుమీద వి.కె ట్రస్టు భవనం నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. దాదాపు 15 సంవత్సరాలుగా ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా బళ్లారిలోనే నివశిస్తున్నారు.

స్నాతకోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానించిన విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, మే 12 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ 14వ వార్షికోత్సవానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. జెఎన్‌టియుఏ 14వ స్నాతకోత్సవం ఈ నెల 17న జరగనుంది. స్నాతకోత్సవానికి ఛాన్స్‌లర్ హోదాలో గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో వైస్ ఛాన్స్‌లర్ సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి సోమవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి స్నాతకోత్సవ ఆహ్వాన పత్రికను గౌరవ పూర్వకంగా అందించారు. స్నాతకోత్సవానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులతోపాటు, గవర్నర్ సెక్రెటరీ డా.హరి జవహర్ (ఐఏఎస్) కూడా పాల్గొననున్నారు.

స్నాతకోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానిస్తున్న జెఎన్‌టియుఏ విసి

రెమ్యూనరేషన్ కోసం టీచర్లు ఎదురుచూపులు...!

సొంత డబ్బుతో ఫ్యాకింగ్ మెటిరీయల్ కొనుగోలు చేసిన వైనం

పది పరీక్షలు, స్పాట్ వాల్యూషన్ ముగిసి నెలకు పైగా అవుతున్న వైనం

నేటికీ రెమ్యూనరేషన్ రాక లబోదిబోమంటున్న హెచ్ఎంలు, ఉపాధ్యాయులు

తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షలు, స్పాట్ వాల్యూషన్ విధులు ముగిసిన వెంటనే చెల్లించాల్సిన రెమ్యూనరేషన్, టిఏ, డిఏలను నేటికీ చెల్లించక పోవడం విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.పదో తరగతిపరీక్షలు ఫలితాలు వచ్చాయి...వచ్చే వారం నుండి సప్లిమెంటరీ పరీక్షలుకూడా ప్రారంభంకానున్నాయి. అయినాకూడా చెల్లించకపోవడం తో విద్యాశాఖపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల విధులకు అనంతపురంజిల్లాలో దాదాపు 1700 మంది ఇన్విజిలేటర్లు (ఉపాధ్యాయులు), దాదాపు 300మంది సీఎస్,డీవో (హెచ్ఎం-ఉపాధ్యాయులు) హాజరైయ్యారు. వీరికి రెమ్యూనరేషన్‌తో పాటు టిఏ, డిఏ చెల్లించాల్సివుంది. అదే విధంగా ఏప్రిల్ 3 నుండి 9వ తేదీ వరకు స్పాట్ వాల్యూషన్ (జవాబు పత్రాలు దిద్దడం) జరిగింది. ఈ విధులకు హాజరైన వందలాది మంది ఏఈ,సీఈలు (ఉపాధ్యాయులు)లకు రెమ్యూనరేషన్‌తో పాటు టిఏ, డిఏ కూడా చెల్లించాల్సివుంది. అలాగే స్పెషల్ అసిస్టెంట్లకు కూడా రెమ్యూనరేషన్ చెల్లించాల్సివుంది. ఇలా రెమ్యూనరేషన్, టిఏ, డిఏలు చెల్లించడానికి దాదాపు రూ.70 నుండి 80 లక్షలు చెల్లించాల్సివుంది. ప్రతి ఎడాది పరీక్షలకు ముందుగానే మంజూరు చేయాల్సిన నిధులను ఉన్నతాధికారులు సకాలంలో మంజూరు చేయకపోవడంతో పదోతరగతి పరీక్షలు, స్పాట్ వాల్యూషన్ ముగిసి ఇప్పటికీ నెల అవుతోంది. ఫలితాలు కూడా విడుదల అయ్యాయి. ఈనెల 19 నుండి 28వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు కూడా జరుగుతున్నాయి. అయినా కూడా నేటికీ రెమ్యూనరేషన్, టిఏ, డిఏలను చెల్లించకపోవడంతో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు లబోదిబోమంటున్నారు. అంతే కాకుండా పరీక్షల విధుల్లో ఫ్యాకింగ్ మెటిరీయల్‌ను కూడా సీఎస్, డీవోలు సొంత డబ్బుతో కొనుగోలు చేయడం గమనార్హం. అంతే కాకుండా 2023-24లో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన రెమ్యూనరేషన్, టిఏ, డిఏలను కూడా ఇంత వరకు చెల్లించలేదని ఉపాధ్యాయ సంఘాలు వాపోతున్నాయి. అయితే తాజా రెగ్యులర్ పరీక్షలు, స్పాట్ వాల్యూషన్, గత ఎడాది పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల విధులకు హాజరైన హెచ్ఎం, ఉపాధ్యాయులకు నేటికీ రెమ్యూనరేషన్, టిఏ, డిఏలు చెల్లించకపోవడంతో ఉన్నతాధికారుల తీరుపై హెచ్ఎంలు,

ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు....రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉందని తెలిసింది. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి రెమ్యూనరేషన్, టిఏ, డిఏలకు సంబంధించిన నిధులను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

వెంటనే చెల్లించాలి : ఎన్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు కె.హరికృష్ణ

పదో తరగతి పరీక్షలు, స్పాట్ వాల్యూషన్ విధులకు హాజరైన హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్, టిఏ, డిఏలు నేటికీ చెల్లించలేదు. కావున విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

నెల రోజులుగా ఎదురుచూస్తున్నాం : యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి జిలాన్

పదో తరగతి పరీక్షలు, స్పాట్ వాల్యూషన్ విధులకు హాజరైన హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రెమ్యూనరేషన్, టిఏ,డిఏ కోసం నెల రోజులుగా ఎదురుచూస్తున్నాం. వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

వెంటనే చర్యలు తీసుకోవాలి: ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కులశేఖర్‌రెడ్డి

పదో తరగతి పరీక్షలు, స్పాట్ వాల్యూషన్ విధులకు హాజరైన హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్, టిఏ,డిఏలను వెంటనే చెల్లించడానికి విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

ఇప్పటి వరకు నిధులు రాలేదు : డీఈవో ఎం.ప్రసాద్ బాబు

పదో తరగతి పరీక్షలు, స్పాట్ వాల్యూషన్‌కు సంబంధించి హెచ్ఎం, టీచర్లకు రెమ్యూనరేషన్, టిఏ,డిఏలను ఇప్పటి వరకు చెల్లించలేదన్న మాట వాస్తవమే. ఇందుకు సంబంధించిన నిధులు ఇప్పటి వరకు రాలేదు. నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులను కోరినాము. నిధులు వచ్చిన వెంటనే చెల్లిస్తాం.

హంద్రీనీవాపై బహిరంగ చర్చకు సిద్ధమా..?

వైకాపా నేతలకు ప్రభుత్వ విప్ కాలవ సవాల్

రాయదుర్గం, మే 12 (ప్రభాతవార్త):

హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిలో ఏ ప్రభుత్వ పాత్ర ఎంతో నిగ్గుతేల్చటానికి బహిరంగ చర్చకు రావాలని వైకాపా నేతలకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో సోమవారం విలేకర్ల సమావేశంలో వైకాపా నేతల వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. రాయలసీమకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టును పూర్తి నిర్లక్ష్యం చేస్తూ... ఐదేళ్లలో కనీసం గంపెడు మట్టి కూడా ఎత్తిపోయని వైకాపా ప్రభుత్వం ఏమోఖం పెట్టుకుని నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి చేస్తున్న పనులను తప్పు పడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రజాప్రతినిధులుగా జిల్లాలో అనేక పదవులు చేపట్టి, నీటిపారుదలపై అవగాహన ఉన్న ఆపార్టీ నేతలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరామిరెడ్డిలు మీ పాలనలో ఏమి చేశారో ఏమైనా చెప్పగల రా..? అని కాలవ నిలదీశారు. వారికి దమ్ముంటే 2014 నుండి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు ఖర్చుపెట్టారు..? జరిగిన అభివృద్ధి ఎంత అనే విషయంపై బహిరంగ చర్చలో వివరించటానికి తాము సిద్ధమని సవాల్ విసిరారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేనాటికి 700 క్యూసె క్కుల ప్రవాహం ఉండగా టిడిపి అధికారంలోకి వచ్చాక రెండువేల క్యూసె క్కులకు పెంచామన్నారు. 2017 ఏప్రిల్లో ముఖ్యమంత్రి జన్మది నోత్స వం సందర్భంగా 3850 క్యూసెక్కులకు అనుగుణంగా కాలువ విస్తరణ చేపట్ట దానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అధికా రులు, కాంట్రా క్టర్లతో పలుమార్లు ప్రత్యేకంగా చర్చించి పనులు వేగవం తమైయేలా శ్రద్ధ పెట్టారన్నారు. 2019 ఎన్నికల నాటికి తమ ప్రభుత్వం లోనే దాదాపు 37శా తం పనులు పూర్తయ్యాయన్నారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి హోదాలో జిల్లాలో సమావేశం పెట్టిన జగన్ కాలువ వెడల్పు 6300 క్యూసెక్కులతో పాటు మరో సమాంతర కాలువను ఏర్పాటు చేయించి మొత్తం పదివేల క్యూసెక్కులు వచ్చేలా చేస్తామని ఉత్తర ప్రగా ల్భాలు పలికారని గుర్తు చేశారు. ఆ తరువాత పనులు పూర్తిగా ఆపివేసా రన్నారు. రాయలసీమకు రావాల్సిన నీటిని పూర్తిగా ఇవ్వ కుండా ప్రజలను నిలువునా ముంచేసారని ఆగ్రహం వ్యక్తపరిచారు. అనం తపురం జిల్లా భవిషత్తును

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాల శ్రీనివాసులు

సర్వనాశనంచేసిన వైసిపి నాయకులు చరిత్ర హీనులుగా మిగిలి పోయార న్నారు. కనీసం గంపెడు మట్టి ఎత్తి పోయలేని జగన్ ను జిల్లా ద్రోహిగా ప్రకటిస్తున్నామన్నారు. 2024లో మరో సారి కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడం, చంద్రబాబు ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చడంతో వైకాపా ఐదేళ్ల పాలనలో ఆగిన పనులు మళ్లీ వేగం అందుకు న్నా యన్నా రు. ప్రస్తుత బడ్జెట్‌లో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రు.3700 కోట్లు కేటాయించి పనులు చేస్తుంటే సిగ్గులే కుండా వైకాపా నేతలు నోరుపారేసు కొంటున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్లు సీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిన వైకాపా పెద్ద మనుషులు ఆత్మ విమర్శ చేసు కోవాలని సూచించారు. మీ పాల నలో చేయ లేక ఆపివేసి న పనులు తమ ప్రభుత్వం చేస్తుంటే, ఈ జిల్లా వాసులుగా మీకు మనసుంటే అభినందించాలని లేదంటే... మౌనంగా ఉండాలని హితవు పలికారు.

ఆ మహానుభావుడి చలవతోనే హంద్రీనీవాకు రూపకల్పన... రాయలసీమ దత్తపుత్రుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆలోచనల నుండే హంద్రనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు పుట్టుకొచ్చాయన్నారు. వెనుకపడ్డ రాయలసీమకు శాశ్వత ప్రాతి పాదికన క్రిష్ణ జలాలు తరలించడానికి ఆ రోజుల్లో ఆమహానుభావుడు చేసిన కృషితోనే ఈ రెండు ప్రాజెక్టులు కార్య రూపం దాల్చాయని వివరించారు. అయన స్ఫూర్తి తోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మాల్యాల నుండి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 216కిలోమీటర్ల వరకున్న కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీటి సరఫరాకు అనుగుణంగా కాలువ పనులు చేపట్టారని తెలిపారు. ఇటీవల ఉరవకొండ పర్యటనలోనే ఆయన జూలై 10వ తేదీకి నీటిని విడుదల చేస్తామని ప్రకటించారన్నారు. తొలిదశలో భాగంగా చేపట్టిన పనుల ద్వారా జిల్లాలోని ఉరవకొండ, రాయ దుర్గం, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగు, లక్షల మందికి తాగునీరు అందు తుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పరిధిలో దాదాపు 35వేల ఎకరాలతో పాటు బి

02ATP27_02ATP27.qxd 12-05-2025 PM 10:50 Page 1

తూకాలపై అవగాహన

హిందూపురం టౌన్ మే 12 ప్రభాతవార్త

ప్రపంచ లీగల్ మెట్రాలజీ దినోత్సవం సందర్భంగా సోమవారం లీగల్ మెటీరాలజీ హిందూపురం ఇన్స్పెక్టర్ శివశంకర్ వ్యాపారులకు తూకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ లీగల్ మెటరాల్జీ శాఖ చట్టాల గురించి ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తూకంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, అదేవిధంగా ప్రతి వస్తువును తూకం తూచి విక్రయించాలని తెలిపారు. వ్యాపారస్తులు నిర్ణీత ధర కన్నా ఎక్కువ ధరకు అమ్మితే చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారంలో వినియోగదారులను మోసం చేయడం గాని వారితో దురుసుగా ప్రవర్తించడం కానీ చేయకూడదని పలు సూచనలు సలహాలు అందించారు.

లేపాక్షిలో కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

లేపాక్షి, మే12 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన లేపాక్షి లోని ఉర్దూపాఠశాలలో వెనుకబడిన తరగతులు వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని మండల టిడిపి కన్వీనర్ జయప్ప సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలన్న, ప్రధాన ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే మండల కేంద్రమైన లేపాక్షి లో కూడా కుట్టు శిక్ష న కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. కుట్టు శిక్షణ అనంతరం మహిళలకు సర్టిఫికెట్ తో పాటు, కుట్టు మిషన్ ను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, తెలుగు మహిళ రామాంజనమ్మ, మహిళా సమైక్య అధ్యక్షురాలు అరుణ, మాలక్క, అంగడి అంజి, మంజు, గోవిందు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాన పంపిణీ చేసిన జడ్పిటిసి ప్రభావతమ్మ

బ్రహ్మసముద్రం మే 12 ప్రభాతవార్త

పశువుల దాన పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని రైతుసేవ కేంద్రం వద్ద సోమవారం 10 టన్నుల మేలైన పశువుల దాన పంపిణీ కార్యక్రమానికి జెడ్పిటిసి ప్రభావతి చేతుల మీదుగా బ్రహ్మసముద్రం మండలం లోని ఎవరైతే పశు బీమా పథకం నమోదు చేసుకున్న పాడి రైతులకు 50 కేజీల పశువుల దాన పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్తానిక జడ్పిటిసి సభ్యులు ప్రభావతి ఇంచార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ పి నవీన్‌కుమార్, బ్రహ్మసముద్రం మండలంలోని పశువైద్య సహాయకులు మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ మరికొంత దాన బ్రహ్మసముద్రం మండలానికి వచ్చే అవకాశం ఉన్నందున మీ రైతు సేవ కేంద్రంలోని మా పశుసంవర్ధక శాఖ సిబ్బందిని సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏను తక్షణమే పునరుద్ధరింప చేయాలి

కంబదూరులో ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

కంబదూరు, మే 12, ప్రభాతవార్త

ర్యాలీ చేపడుతున్న దృశ్యం

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాలు మహిళలు నిరసన తెలుపుతున్న దృశ్యం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు బలహీనవర్గాలకు సేవలందిస్తున్న ఆర్డిటీ సంస్థ నీదిళితి రెన్యువల్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాన్ని ప్రజా సంఘాలు, మహిళ సంఘాలు ఖండించాయి. ఈ సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలో సోమవారం ఎస్సీ ఎస్టీ జేఏసీ మండలాధ్యక్షుడు డాబా రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిరసన ర్యాలీ చేపట్టారు. అంతకమునుపు ఎస్సీ ఎస్టీ జేఏసీ నేతలు మహిళా సంఘాలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. పురవీధులగుండా తహశీల్దార్ కార్యాలయం వరకు సేవ్ ఆర్డిటీ, సేవ్ అనంత అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆర్డిటి సంస్థ యొక్క ఎఫ్‌సిఆర్‌ఏ ను రెన్యువల్ పునరుద్ధరింప జేయాలని ఆందోళన చేపట్టారు. తహశీల్దార్ బాలకిషన్ కు ప్రజా సంఘాలు వినతిపత్రం అందజేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు, మహిళలు మాట్లాడుతూ కరువు జిల్లాలో పేద ప్రజలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు వంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ అయిన ఆర్డిటీపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని ఖండించారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు,ఎంపీలు ఆర్డిటి సంస్థ చేసిన అభివృద్ధి గూర్చి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎఫ్‌సిఆర్‌సి రెన్యువల్ ను పునరుద్ధరింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల అధ్యక్షుడు డాబా రమేష్, ఉపాధ్యక్షుడు గోపాల్, ఎమ్మార్పీఎస్ ములకనూరు గంగాధర, ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శులు నాగరాజు, నర్సింహులు, సిగుల కుంట సునీల్, రాళ్లపల్లి మారెప్ప, నరసింహా, బైరప్ప, తిమ్మన్న, హనుమంతరాయుడు, మహిళా సంఘాల లీడర్లు రాధమ్మ , కృపమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సూర్యనారాయణ ను సన్మానించిన డీలర్లు

కంబదూరు, మే 12, ప్రభాత వార్త

సన్మానిస్తున్న దృశ్యం

కంబదూరు మండలం నూతన ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో సూర్యనారాయణను కంబదూరు పట్టణ డీలర్లు సోమవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ ను మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పూలమాల , శాలవాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు సీనా, మల్లీ, రవి, యుగంధర్, మహమ్మద్, మారుతి, మల్లేష్, అక్కులప్ప ,అంజి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి. హీరేహాల్, మే 12 (ప్రభాతవార్త):

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని గోస బావి వినాయక బృందావనం కళ్యాణ మండపంలో జరిగిన దాసరి వారి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర సభ్యులు, మిత్రులతో కలిసి రిసెప్షన్ వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాసరి మల్లికార్జున దంపతుల ఆహ్వానం మేరకు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు ప్రవీణ్ కుమార్, రాధా లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కరెప్ప వారి బోయపాటి రాజు దంపతుల ఆహ్వానం మేరకు కావ్యశ్రీ, చెలిమి ఉమేష్ దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్లు బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవ సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయ వెంకటేశులు, సభ్యులు బి బి ఆర్, రాము,బించే బసప్ప తదితరులు పాల్గొన్నారు.

15లోపు మెగా డీఎస్సీ బిసి అభ్యర్థుల నుండి దరఖాస్తులు

అమరాపురం మే 7 ప్రభాతవార్త

మండలంలో మెగా డీఎస్సీ పరీక్షల కొరకు ఆన్లైన్ ద్వారా ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తులను డీఎస్సీ బిసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వలస వార్డెన్ జి .వెంకటరమణ హేమావతి వార్డెన్ మధుసూదన్ లు తెలిపారు .డిఎస్సీ ఉచిత శిక్షణ టేట్ టీచర్ ఎలిజిబుల్ టెస్ట్ పరీక్షలు అర్హత సాధించిన మండల వాసులు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. బిసి, ఈ బి సి క్యాటగిరీలకు చెందిన అభ్యర్థులు టెట్ పరీక్షల్లో అర్హత సాధించిన మార్కుల జాబితా, స్వస్థలం, కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుతో పాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధికారిత అధికారి కార్యాలయం పేరిట ఆన్లైన్ ద్వారా ఈనెల 15 లోపు దరఖాస్తు అందజేయాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన డీఎస్సీ టెట్ బిసి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్లు కోరారు.

గేట్స్ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇండస్ట్రీ ఇంటర్న్ షిప్ పై అవగాహన

విద్యార్థులు హాజరైన దృశ్యం

గుత్తి, మే 12 ప్రభాతవార్త

గేట్స్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ కంపెనీ అయిన ఐరా ఆటోమేషన్ సంస్థ సి ఓ బాల సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ శ్రీచందన హాజరై విద్యార్థులతో పారిశ్రామిక అనుభవాల మధ్య అంతరాన్ని తగ్గించే ఇంటర్న్‌షిప్‌లను ఎలా పొందాలనే అంశం పై అవసరమైనటువంటి మెళకువలను అందించారు. వారు మాట్లాడుతూ ఆటోమేషన్‌లోని తాజా ధోరణులు, నైపుణ్యఆధారిత శిక్షణ యొక్క ప్రాముఖ్యత మరియు పారిశ్రామిక రంగంలో అందుబాటులో ఉన్న విస్తారమైన కెరీర్ అవకాశాలపై చర్చించారు. అనంతరం ఎండి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను వాస్తవ ప్రపంచ సవాళ్లకు సిద్ధం చేయడానికి మరియు వారిని పరిశ్రమల నిపుణులుగా సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ వీకే పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహులు, ప్లేస్మెంట్ ఆఫీసర్ తన్వీర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షునిగా అశోక్ కుమార్

అశోక్ కుమార్

గుత్తి, మే 12 ప్రభాతవార్త

డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షునిగా గుత్తికి చెందిన వీరారెడ్డి కాలనీకి చెందిన అశోక్ కుమార్ ను ఎన్నుకున్నారు. అనంతపురంలో జరిగిన ప్రజాతంత్ర యువజన సమాఖ్య 14 వ జిల్లా మహాసభలలో ఆయనను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలపై తాను పోరాటాలు కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఆయనను సిపిఎం నిర్మల, రామకృష్ణ, రేణుక, మల్లికార్జున, రమేష్, తదితరులు అభినందించారు.

కళాబృందాలతో.....విధుల్లో ఎయిడ్స్ పై అవగాహన

గోరంట్ల మే 12 ప్రభాతవార్త

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ వంరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఎం ఆర్ డిఎస్. సరోజమ్మ కళా బృందం తో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని గోరంట్ల బస్టాండ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగముగా సోమవారం గోరంట్ల మండల కేంద్రం లోని బస్టాండ్ నందు వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపులేకుండా ఎలాగాసమాజములో కలసిజీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలలో ఎం ఆర్ డీఎస్ సరోజమ్మ కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో గోరంట్ల వైద్య సిబ్బంది,జన జాగృతి పి.యూ పెనుకొండ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు ఎంఈఏ అశోక్,ఏ. న్.యం హరిత,ఓ.ఆర్.డబ్ల్యూ నీలా ,పి.ఇలు గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెన్నహోబిళంలో శ్రీవారి రథానికి ట్రయల్ రన్ సక్సెస్..!

- రథం చక్రం దెబ్బతినడంతో ఇటీవలే నూతన చక్రం చేయించిన వైనం - ఆర్అండ్‌బీ, పోలీస్ అధికారుల సమక్షంలో కొనసాగిన ట్రయల్ రన్ - కొత్త రథం కోసం ఇంకెన్నేళ్ళు ఎదురుచూడాలంటున్న శ్రీవారి భక్తులు



మరమ్మతులు చేసిన పాత రథానికి ట్రయల్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం, మరమ్మతులు చేసిన రథం చక్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి వారి రథానికి సోమవారం ఆర్అండ్‌బీ అధికారుల సమక్షంలో నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. ఉదయం ఆలయ కార్యనిర్వహణ సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఏ.ఎన్.ద్వారకనాథాచార్యులు ఇతర అర్చక బృందంతో కలిసి రథానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆర్అండ్‌బీ ఏఈ కావ్య, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సమక్షంలో అక్కడున్న భక్తులతో రథాన్ని లాగి ట్రయల్ రన్ నిర్వహించారు. అయితే ట్రయల్ రన్ సమయంలో రథాన్ని లాగేందుకు అక్కడున్న భక్తుల సంఖ్య సరిపోకపోవడంతో ట్రాక్టర్ సాయంతో ట్రయల్ రన్ కొనసాగింది. కాగా పాత రథానికి చెందిన ఒక చక్రం పూర్తిగా శిథిలమైపోవడంతో ఇటీవలి కాలంలో కొత్త చక్రాన్ని తయారు చేయించి, రథానికి మైనర్ రిపేర్లు సైతం చేయించారు. గత 2023లో బ్రహ్మోత్సవాల సమయంలో రథానికి మరమ్మతులు చేస్తున్న సమయంలో ఏప్రిల్ 29న క్రేన్ పట్టుతప్పి రథం కుప్పకూలిపోయి ధ్వంసమైన విషయం తెలిసిందే. అయితే అప్పటికప్పుడు కూలిపోయిన రథానికి మరమ్మతులు చేయడానికి సమయం లేకపోవడంతో ఆలయ అధికారులు కొత్తగా తయారుచేసిన ఒక రథాన్ని ఇతర ప్రాంతం నుంచి తీసుకొచ్చి ఆ ఏడాది రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. గత ఏడాది కూడా పాత రథంతోనే రథోత్సవం జరుగగా ఈ ఏడాది కొత్త రథంతో రథోత్సవం జరుగుతుందన్న భక్తులు అంచనాలు తారుమారు అయ్యాయి. గత ఏడాది చేపట్టిన నూతన రథం నిర్మాణం నత్తనడకన కొనసాగడం, రథం తయారీకు వినియోగిస్తున్న కలప నాణ్యతపై అనేక ప్రశ్నలు తలెత్తిన క్రమంలో రథం తయారీ కాస్తా ఆగిపోయింది. దీంతో ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు పాత రథానికి మరమ్మతులు చేయించి రథోత్సవానికి సిద్ధం చేయించారు. నూతన రథం తయారీకు భక్తుల నుండి విరాళాలు పుష్కలంగా వస్తున్నా రథం తయారీను పకడ్బందీగా, వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం చేపట్టి పూర్తి చేయించడంలో దేవాదాయశాఖ నిర్లక్ష్యం వహిస్తోందని భక్తులు విమర్శిస్తున్నారు. స్వామి వారి నూతన రథం కోసం ఇంకా ఎన్నేళ్ళు ఎదురు చూడాలోనని వాపోతున్నారు.

పెరుమాళ్ళపల్లి లో శ్రీ భూదలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం

- కోలాహలంగా గొరవయ్యలకు పాలు పోసే కార్యక్రమం... - నవరత్నాలు గొప్ప పౌరాణిక నాటక ప్రదర్శన...

ప్రత్యేక అలంకరణలు బూద లింగేశ్వరుడు., వీరభద్ర వేషధారణలో భక్తులు., గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం.

గోరంట్ల, మే 12 ప్రభాత వార్త

గోరంట్ల మండలం లోని పరిధిలోని వెంకటరమణ పల్లి పంచాయతీ పెరుమాళ్ళపల్లి గ్రామంలో వెలసిన శ్రీ భూదలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం రెండు రోజులు పాటు సోమవారం మరియు మంగళవారం భూదలింగేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు గుడి కట్టు కురువ సోదర సోదరీమణులు గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు సోమవారం ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బూధ లింగేశ్వర స్వామి గుడి కట్టు కులస్తులైన కురుబలకు ఆలయ అర్చకులు బూచేపల్లి సుధాకర్ స్వామి స్వామివారిని అలంకరించి,ఉదయం శ్రీ మహా గణపతి, శ్రీ పార్వతీ సమేత బూధ లింగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం, నిర్వహించిన సదనంతరం తీర్థప్రసాదాల పంపిణీ చేశారు.మధ్యాహ్నం 12 గంటలు నుండి రాత్రి 10గంటల వరకూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం మూడు మూడు గంటల గంటల నుండి నుండి పెరుమాళ్ళపల్లి గ్రాము కురులు సోదరీమణులు శ్రీ బూద నింగేశ్వర స్వామి వారికి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ జ్యోతుల మహోత్సవానికి స్వామివారి గ్రామోత్సవానికి కర్ణాటక ప్రాంతం నుండి ప్రత్యేకంగా పిలిపించుకున్న వీరభద్ర వేషధారణ గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. సాయంత్రం గొరవయ్యలకు పాలు పోసే కార్యక్రమం కనులువిందుగా కొలహలంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలనుండి శ్రీ బూద లింగి శ్వర స్వామి గ్రామోత్సవం (మెరిమిని కార్యక్రమం) నిర్వహించారు. రాత్రి 10గంటలకు పెరుమాళ్ళపల్లి శ్రీ పరమేశ్వరి నాట్యమండలి వారిచే ఆణిముత్యాలలో భాగంగా ఖినవరత్నాలుఖి పౌరాణిక నాటకం ప్రదర్శించారు. పౌరాణిక నాటకానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. 13వ తేదీ మంగళవారం కార్యక్రమంలో భాగంగా తెళ్ళవారు జామునే గ్రామ ఊరి వాకిలిలో పొట్టేలను బలి ఇచ్చి స్వామి వారికీ శాంతి కార్యక్రమం నిర్వహించారు తధనంతరం వచ్చిన బందుమిత్రులకు 10 గంటలనుండి మాంసాహార భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు రోజుల పాటు జాతర మహోత్సవం విజయవంతం చేసినందుకు ఆలయ ట్రస్ట్ సభ్యులకు సహకరించిన గ్రామ పెద్ద బందు మిత్రులకు బూద లింగేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పేకాట ఆడుతున్న వారు అరెస్టు

బెలుగుప్ప, మే 12 ప్రభాతవార్త

పట్టుకున్న జూదరులను చూపుతున్న పోలీసులు

మండల పిరిధిలో కోనాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారాన్ని అజ్ఞాత వాసి సమాచారం ఇవ్వడంతో ఎస్సై శివ తన సిబ్బందితో దాడి చేయడం వల్ల ఆరు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 22,350 రూపాయలు, ఆరు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మిగతా ఐదు మంది పారిపోయారని, ఎస్సై శివ తెలిపారు. మిగతా వారిని కూడా పట్టుకుని కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల పరిపాలన అధికారికి ఘనంగా సన్మానం

బెలుగుప్ప, మే 12 ప్రభాతవార్త

మండల పరిపాలన అధికారిని సన్మానిస్తున్న నక్కలపల్లి సర్పంచు

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిపాలన అధికారి నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు శాలువాతో, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ.. మండల పరిపాలన అధికారి నుంచి మండల పరిషత్ అధికారిగా ప్రమోషన్ రావడం వల్ల సోమవారం పంచాయితీ కార్యదర్శిలు, అధికారులు సన్మానించారు.

దేవాలయం అభివృద్ధికి 50 వేలు సహాయం అందించిన జిబి శివకుమార్

గుడిబండ మే 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని హెచ్ఆర్ హట్టి గ్రామంలో వెలసిన గౌడచంద్ర మారెమ్మ ఆలయానికి వైకాపా నాయకులు జిబి శివకుమార్ 50 వేల రూపాయల నగదును విరాళంగా ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు.అలాగే సర్పంచ్ కరుణాకర్ గౌడ్ 25వేల రూపాయలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకొని సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, సర్పంచ్ అశ్వత్,గుడ్డదహళ్ళి నాగరాజు,రంగధామప్ప,తదితర వైకాపా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి...!

ధర్మవరం, మే 12(ప్రభాతవార్త)

మున్సిపల్ కమిషనర్కు సమ్మెనోటీసులు అందజేస్తున్న పారిశుద్ధకార్మికులు, సీఐటీయూ నాయకులు

కాంట్రాక్టు ఔట్ సోర్స్ హౌసింగ్ విధానం రద్దుచేసి కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ మండల కో కన్వీనర్ జేవీరమణ డిమాండ్చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంకోసం ఈనెల20న దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు సంబంధించిన నోటీసును సోమవారం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్కు సీఐటీయూ నాయకులతో కలిసి పారిశుద్ధ్య కార్మికులు అందజేశారు.ఈ సందర్భంగా జేవీరమణ పారిశుద్ధ్యకార్మికసంఘం అధ్యక్ష కార్యదర్శులు బాబు, ముకుంద, మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను కుదిస్తోందన్నారు. ముఖ్యంగా నాలుగు లేబర్కోడ్ రద్దుచేయాలని, 8గంటలు పనివిధానాన్ని కొనసాగించాలని, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు.తదితర డిమాండ్లతో సీఐటీయూ, ఇతర ప్రజాసంఘాలతో ఈనెల 20వతేదీన దేశవ్యాప్త సమ్మెను కొనసాగిస్తున్నా మని, అదేవిధంగా మున్సిపల్ పారిశుద్ధ్యకార్మికుల సమస్యల పరిష్కారంకోసం రెండు రోజుల పాటు సమ్మె చేస్తున్నామని కమిషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కోకన్వీనర్ అయూబ్‌ఖాన్, ఎల్ ఆదినారాయణ, పారిశుద్ధ్యకార్మికసంఘం నాయకులు ప్రసాద్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

మారెమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి

గుడిబండ మే 12 ప్రభాతవార్త

పూజలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ

మండల పరిధిలోని హెచ్ఆర్ హట్టి గ్రామంలో వెలసిన గౌడచంద్ర మారెమ్మ జాతరను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంఎల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారెమ్మ దేవాలయం అభివృద్ధికి అవసరమైన సిమెంట్ రోడ్డు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ భవనం తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్,టిఎన్టియుసి అధ్యక్షుడు బాలేపల్లి రాజు, లాయర్ శివకుమార్, షబ్బీర్, లక్ష్మీనరసప్ప,చిత్రశేఖర్, శ్రీనాథ్, తిమ్మరాజు, శ్రీనివాస్,దేవగిరి తదితరులు పాల్గొన్నారు.

03ATP12_03ATP12.qxd 12-05-2025 PM 11:37 Page 1

వీర జవాన్ మురళి నాయక్ కోసం పాట పాడుతా

- ప్రతి మహిళ పెట్టుకునే నుదుట బొట్టులో నాయక్ సింధూరంలా కనిపిస్తారు - వీర జవాను మృతిపై సీఎం స్పందన అభినందనీయం - ప్రముఖ సింగర్ మంగ్లీ వెల్లడి

అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో

భారతదేశము, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ త్యాగాలు వెలకట్టలేనివి అని, దేశ సరిహద్దుల్లో దేశం కోసం సైనికులు ఎంతో శ్రమిస్తూ త్యాగాలు కూడా చేస్తున్నారని, దేశం కోసం తన ప్రాణాల్ని పనంగా పెట్టిన మురళి నాయక్ త్యాగాలు గుర్తుచేస్తూ ఒక పాట కూడా పాడుతానని ప్రముఖ సింగర్ మంగ్లీ వెల్లడి పేర్కొన్నారు. సోమవారం మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించడానికి ప్రముఖ సింగర్ హైదరాబాద్ నుంచి శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లిగ్రామానికి విచ్చేసి మురళీనాయక్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి నివాళులు అర్పించి, మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం మీడియాతో సింగర్ మంగ్లీ మాట్లాడుతూ.. ఇలా జరగడం చాలా బాధా కరమైన విషయం.. ఒక రకంగా చాలా గర్వంగా కూడా ఉందన్నారు. జవాన్ మురళీ నాయక్ ప్రాణత్యాగం దేశంగర్వించ తగ్గ విషయం అన్నారు. భార తదేశం మొత్తం కల్లి తాండా వైపు చూస్తోందన్నారు.

మురళీనాయక్ వీర మరణం ఊరికి గొప్ప పేరు తెచ్చి పెట్టిందన్నారు. మురళీనాయక్ నాడు ఈ అమ్మకు మాత్రమే కొడుకు నేడు దేశంలోని ప్రతి మహిళకు ఒక కొడుకుగా నిలిచాడ న్నారు. ప్రతి మహిళ నుదుటిన సింధూరం ధరించే సమయంలో మురళీ నాయక్‌ను తలుచుకునే విధంగా ఆయన సింధూర్ ఆపరేషన్‌లో వీర మరణం పొందారన్నారు. ప్రభుత్వం మురళీ నాయక్ కుటుంబం పట్ల భరో సాగా నిల వడం గొప్ప విషయమన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ప్రముఖ సింగర్ మంగ్లీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి కుటుంబ సభ్యులను పరా మర్శించడం అ భినంద నీయమ న్నారు. ఒక చిన్న తండాలో పుట్టి పెరిగి డ్రస్ వేసుకుని చచ్చి పోయినా చాలని చెబు తుండే వాడని అంతా అంటున్నా రని అది చాలా గొప్ప విషయ మని, అంటే.. ప్రాణ తాగానికి నేనెప్పు డూ సిద్ధంగా ఉన్నాడని, బార్డర్ లో ఉండే సైనికుల ధైర్యానికి, దేశ భక్తికి ప్రతి సైనికుడికి సెల్యూట్ కొట్టాల్సిందే అన్నారు. నేను రాగానే మురళీనాయక్ అమ్మ నన్ను పట్టుకుని ఏడుస్తుంటే ఆమెను ఓదార్చలేక పోతున్నామన్నారు..ఒక్కగానొక్క కొడుకైనను దేశం కోసం బార్డర్‌లోకి పంపి దేశాన్ని కాపాడు నాయనా అని పంపడం ఈ తల్లికి ఏమిచ్చినా, ఏం చేసినా లోటు పోదన్నారు. కుటుంబాన్ని వదిలి నిరంతరం బార్డర్‌లో కాపు కాసే సైనికులను నేనైతే దేవుళ్లుగా కొలుస్తూ, పూజిస్తానన్నారు. నేను కూడా వీరి కోరిక మేరకు పాడతా నన్నారు. అదే విధంగా ప్రభు త్వాలు కూడా వారి కోరిక ను మన్నించి వారు అడిగినవి నెరవే ర్చాలని విలేకర్లు మురళీ నాయక్ విగ్రహం పెట్టాలని అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

8 సంవత్సరాలు పూర్తికాకుండానే హేతుబద్ధీకరణకు గురి అవుతున్న ఉపాధ్యాయులు

- వారికి మాక్సిమం పాయింట్లు కేటాయించాలి..: ఏపీటీఎఫ్ 1938 నేతలు

అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త

స్థానిక ఉపాధ్యాయ భవన్ నందు ఏపీపీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ఆహ్వానంతో కార్యక్రమం ప్రారంభమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ.. బదిలీలు, హేతుబదీకరణ కోసం తయారు చేసిన గైడ్లైన్స్‌లో స్టేషన్ పాయింట్లకు సంబంధించి ఉపాధ్యాయులు ఒక పాఠశాలలో 8 ఏళ్ళు పూర్తి కాకుండానే రేషనలైజేషన్‌కి గురి అయినప్పుడు వారికి 8 సంవత్సరాలకు సంబంధించిన మాక్సిమం పాయింట్లు ఇవ్వవలెనని, సీనియర్/జూనియర్ ఎవరు రీ అపోర్షన్‌కు గురి అయినను రీఅపోర్షన్ పాయింట్లు కేటాయించవలెనని, ఎస్జిటి ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎంగా ప్రమోషన్ కల్పించి మోడల్ ప్రైమరీ పాఠశాలలకు హెడ్మాస్టర్‌గా నియమించవలెనని, ఉన్నత పాఠశాలలో టీచర్ పీపుల్ రేషియో 1:45 ప్రకారం పోస్టు కేటాయించవలెనని, బదిలీలలో పాఠశాలల్లో పోస్టులు బ్లాక్ చేయరాదని, ఇంగ్లీషు తదితర సబ్జెక్టుల సీనియార్టీ లిస్టు ఫైనల్ చేసి.. ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించిన తర్వాతనే సర్ప్లస్ పోస్టులు ప్రకటించాలని ఫెడరేషన్ పక్షాన డిమాండ్ చేస్తూ జిల్లా కార్యవర్గ సమావేశం లో తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. జిల్లా కార్యవర్గ తీర్మానాలను రాష్ట్ర సంఘానికి పంపడం జరిగిందన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

ఈ కార్యక్రమం లో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహ మ్మద్ రఫీ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి శ్రీనివాస్ నాయక్, ఐఫియా కమిటీ సభ్యులు సత్యప్ర సాద్, జిల్లా కార్యదర్శి అశోక్ నాయక్, ఫెడరేషన్ నాయకులు వజీర్ బాషా, నారాయణ నాయక్, దామో దర్ రామాంజనే యులు, హుస్సేన్ ఖాన్, ఆది, కొండారెడ్డి, గోవిందరెడ్డి, గుర్రప్ప, పీఎం రవీంద్ర, కృష్ణారెడ్డి, గాంగే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పునః వ్యవస్థీకరణ బదిలీలు పదోన్నతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య

అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త

బదిలీలు, ప్రమోషన్లు, రేషనలైజేషన్‌లో ప్రభుత్వ అధికారులు తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాలకు వ్యతిరేకంగా సోమవారం స్థానిక డీఈఓ ఆఫీసు ఎదురుగా యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గోవిందరాజులు, లింగమయ్యలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ..పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునఃవ్యవస్థీకరణ ప్రక్రియతోపాటు ఏ విధమైన స్పష్టమైన జీఓలు లేకుండానే రోజుకో ఆలోచనతో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ అందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని, వారం వారం గుర్తింపు ఉపాధ్యా య సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పటికీ అవి పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ.. హైస్కూల్స్ లో విద్యార్థుల సంఖ్య 300 దాటినచోట 2వ యస్.ఎ.పి.ఇ. పోస్టు కేటాయి ంచాలి. అదేవిదంగా బదిలీల జీఓ తక్షణమే విడుదల చేసి వేసవి సెలవుల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలి. జిల్లాలలో ప్రమోషన్ సీనియారిటీకి సంబంధించిన సమస్యలు ఇప్పటికీ పరి ష్కారం కాలేదన్నారు. జిల్లాలలో సీనియారిటీ సమస్యలు పరిష్కరి ంచిన తర్వాతనే ప్రమోషన్స్ ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమి టీ సభ్యులు రమణయ్య, జిల్లా కార్యదర్శి అర్జున్ సుబ్బరాయు డు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్ర మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, కోటేశ్వరప్ప, నాయకులు వెంకటేశ్వర నాయు డు, నగేష్‌బాబు, మంజునాథ్, జాకీర్ హుస్సేన్, చిత్తప్ప వరలక్ష్మి, వీరేశ్వరా చారి, అనిల్ కుమార్, బ్రహ్మానంద, రాజేంద్ర, ధనుంజయ్, ఓబులపతి, రమేష్, సిద్ధన్న, ఎర్రస్వామి లక్ష్మినారాయణ రామాంజనేయులు, చప్లానాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న యుటిఎఫ్ నేతలు

ఘనంగా బుద్ధ జయంతి

అనంతపురం కల్చరల్ మే 12 బుద్ధ విహార్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని బుద్ధ విహార్ కాలనీలో సెరా పర్యవేక్షణలో అన్నదానం నిర్వహించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ కృష్ణమూర్తి, రవీంద్ర శిశు శక్తి సదన్ సభ్యులు సునీత పాల్గొ న్నారు. బుద్ధ జీవిత చరిత్రను వివరిస్తూ ఆయన సూచించిన శాంతి మార్గాన్ని అనుసరించాలన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

మర్తాడు గ్రామంలో ఉన్న మూడు చెరువులకు నీరు అందించాలని కలెక్టర్ కి వినతి

గార్లదిన్నె మే 12ప్రభాత వార్త : మండల కేంద్రంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసినటువంటి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ని ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి సన్మానిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ తో ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో ఉన్న మూడు చెరువులకు నీరు అందించి రైతులుకు సకాలంలో నీరు అందిస్తే పంటలు పండుతాయని, అలాగే మర్తాడు క్రాస్ నుండి కోటంక గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, చీనే ప్రాసెసింగ్ యూనిట్ను ప్రారంభించాలని కలెక్టర్కు తెలియజేశారు. అలాగే సమస్యలు తెలియజే యడానికి వచ్చిన ప్రజలకు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య, మండల కన్వీనర్ పాండు,మాజీ మండల కన్వీనర్ గోరుకటి వెంకటేష్, గోసల సుబ్బయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

కలెక్టర్ కి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

గోవిందరాయుని పేటకు రోడ్డును మంజూరు చేయండి

- జిల్లాకలెక్టర్, ఎమ్మెల్యేలకు మాసుల్ చంద్రమోహన్ వినతి

శింగనమల, మే 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవిందరాయుని పేట గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని జిల్లా స్థాయి గ్రామ సమస్యల పరిష్కార వేదిక గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి, ఏడిసిసి బ్యాంకుచైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని గోవిందరాయుని పేట గ్రామానికి తారు రోడ్డుమంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న మాసుల్ చంద్రమోహన్

ఘనంగా పౌర్ణమి విశిష్ఠ పూజోత్సవం

.ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయస్వామి, శ్రీ భోగేశ్వరస్వామి.

పామిడి, మే 12 ప్రభాతవార్త

శ్రీ అనఘా ఆత్రేయ దత్తపాదుకాక్షేత్రం నందు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ దివ్య అనుగ్రహం శ్రీ బాలస్వామీజీ ఆదేశానుసారం శ్రీ గురు దత్త సేవా సమితి వారి ఆధ్వర్యంలో సోమవారం పౌర్ణమి విశిష్ఠ పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ మహాగణపతి పూజ, శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయస్వామి వారికి పంచామృతాభిషేకం మద్యాహ్నం శ్రీ సుమేరు శ్రీచక్ర దేవతకు విశేష పూజ, లలిత సహస్రనామావళితో కుంకుమార్చన, మహామంగళహారత గావించిన అనంతరం భక్తాదులకు అన్నదానం చేశారు. ఇదిలావుండగా వైశాఖమాసం పౌర్ణమిని పురష్కరించుకుని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు అర్చకులు రామేశ్వరశర్మ బృందం విశేష పూజలు చేశారు. గణపతి, నవగ్రహ పూజలు, శ్రీ ప్రసన్న పార్వతీదేవి అమ్మవారికి అభిషేక అర్చనల అనంతరం శ్రీ భోగేశ్వరస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృతాలు, ఫల రసాలు సుఘంద ద్రవ్యాలతో అభిషేకం, అష్టోత్తర శతనామావళి, పుష్పార్చన, బిల్వాష్టకం, మహామంగళహారతి గావించి తీర్థప్ర సాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం సమన్వయకర్త ఎన్ఎస్ఎం శ్రీధర్, కార్యదర్శి ఎం.హెచ్ .లక్ష్మినారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, అర్చకులు అమరేంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ప్రారంభం - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, మే 12 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మొట్టమొదటి డ్వాక్రా మహిళలకు స్వయం శిక్షణ కేంద్రాన్ని శింగనమల మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బ్లాక్ రీసోర్స్ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల నుంచి 200 మంది డ్వాక్రా మహిళలకు వారు ఎంచుకున్న స్వయం శిక్షణ కార్యక్రమాలలో శిక్షణ ఇచ్చి, ఉపాధిని చూపించేందుకు బ్యాంకు ద్వారా వారు తీసుకున్న శిక్షణను బట్టి 50వేల నుంచి 5 లక్షల వరకు రుణం కూడా మంజూరు చేయిస్తామని, ఈ నాలుగు సంవత్సరాలలో 2వేల మంది డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడమే ధ్యేయంగా ఈ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ఎస్‌వికెపి అంబ్రెల్లా బ్లాక్ రీసోర్స్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ రీసోర్స్ కేంద్రం మేనేజర్ బి.శివ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఓబిరెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి మధుసూధన్, పంచాయితీ కార్యదర్శి చంద్రమౌళి, టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్లాక్ రీసోర్స కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ భాస్కర్

మాజీ సైనికులు మురళీనాయక్ మృతికి ఘన నివాళులు

అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక అనంతపూర్ క్లబ్‌లో క్లబ్ సెక్రటరీ కేశవరెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ కార్యవర్గ సభ్యులతో కలిసి అనంతపురం జిల్లా మాజీ సైనికులు మురళి నాయక్‌కి ఘనంగా నివాళులర్పించారు. మురళినాయక్ దేశం కోసం చేసిన సేవలను క్లబ్ సెక్రటరీ కేశవ కేశవరెడ్డి అభినందించారు. చిన్నతనంలోనే ఇంత పెద్ద యుద్ధంలో పాల్గొని పాకిస్తాన్ సైనికులను హతమార్చడం మనకు గర్వకా రణం అన్నారు. అదేవిధంగా క్లబ్ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి అమర సైనికుడు మురళినాయక్ మీద కవిత్వం వినిపించడం జరిగింది. అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కెప్టెన్ దూదేకుల షేకన్న మాట్లాడుతూ.. దేశం కోసం అమరుడైన అగ్ని వీరుడు మురళినాయక్ గురించి ఇంతమంది స్పందించడం మన రాష్ట్రంలో ఇదే మొదటిసారి అనుకుంటున్నామని తెలియజేశారు. వారి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరివిగా ఆర్థిక సహాయం అందించాలని, వారి కుటుంబానికి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని మనసా వాచా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం క్లబ్ సభ్యులతో పాటు మాజీ సైని కులు పి.సిద్దన్న, కరణం కృష్ణ, ఈ నాగిరెడ్డి, మహమ్మద్ గౌస్, బి.ఏ. హుస్సేన్, బాలస్వామి, ఈశ్వరయ్య, రామ్‌గోపాల్, బండి వెంకట రమణ, యస్.కాజా మొద్దీన్, అబూ సలేహ, ఇర్షాద్ అహ్మద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆర్డిటి సంస్థకు మద్దతుగా కూడేరులో భారీ ర్యాలీ నిర్వహించిన ప్రజలు

సేవ్ ఆర్డిటి అంటూ నినాదాలు చేస్తున్న దృశ్యం

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కూడేరు, మే 12 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాల ప్రజలు సేవ్ ఆర్డిటి సేవ్ అనంతపురం అనే కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రజలు సోమవారం కూడేరులో భారీ ర్యాలీ ఊరేగింపుతో కదం తొక్కారు, స్థానిక ఆర్డిటి బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీతో వెళ్లి కళాబృందం చేత అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఫాదర్ ఫెర్రర్ గురించి పాటలు పాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ఆర్డిటి పేద ప్రజలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలు సంస్థ అందించిన సేవలను గురించి కొనియాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో దాదాపు రెండు గంటల పాటు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా సర్పంచు లు, మాజీ ఎంపీటీసీలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, పత్రికా విలేకరులు, మహిళలు, ప్రజలు, ఆర్డిటి పూర్వపు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆర్డిటి సంస్థ ద్వారా గత 55సంవత్సరాల నుండి వికలాంగులను మొదలుకొని అన్ని వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యవసాయం తదితర సంక్షేమ రంగాల్లో చేయూతనిస్తూ ఆర్థికాభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో దోహదపడినది అని అలాంటి ఆర్డిటిని సంస్థకు ఎఫ్సీఆర్ఏను కేంద్ర ప్రభుత్వం బంద్ చేయడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని వాపోయారు. కావున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో చర్చించి,ఆర్డిటి సంస్థలు కొనసాగించేలా వెంటనే చర్యలు చేపట్టి రెన్యువల్ చేయాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా.. వరికొనుగోలు చేయండి - ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

శింగనమల, మే 12 ప్రభాతవార్త

రైతు భరోసా కేంద్రాల ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 82 కెజిల వరి బస్తా ధర 2వేలతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరస కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దారు బ్రహ్మయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శింగనమల చెరువు ఆయకట్టు కింద దాదాపు 2వేల ఎకరాల్లో వరి కోతలు ప్రారంభం అయ్యాయని, జిల్లా వ్యాప్తంగా వరి కోతలు మొదలయ్యాయని, కానీ రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. శింగనమల మం డలంలో 82 కెజిల బస్తా ధర 1400 రూపాయలతో కొనుగోలు చేస్తున్నా రు. దీని వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని, ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం, పిఎం కిసాన్‌తో సంబంధం లేకుండా 20వేలు రైతులకు అందించాలని, చేనేత కార్మికులకు రూ.20వేలు గత ప్రభుత్వంలో ఇస్తున్న దానిని రెట్టింపు చేసి 36వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సహాయ కార్యదర్శిలు పి.మధు, చికెన్ బాషా, వెంకటరెడ్డి, నారప్ప, మునిస్వామి, బండి వెంకటరాముడు, జయరామ్ నాయక్, రవిరెడ్డి, మధురెడ్డి, మసూద్‌వలి, రామాంజినేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు

కూడేరు, మే 12 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళసముద్రం మురళి జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం పుట్టినరోజు సందర్భంగా కూడేరు శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కూడేరు మండల వ్యాప్తంగా పార్టీ కోసం అహర్నిశలు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటుంటాడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు, సీనియర్ నాయ కులు పయ్యావుల శ్రీనివాసులకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి ముఖ్యమైన నాయకుడుగా వారి మదిలో స్థిరస్థాయిగా నిలిచిపో యా డని మండల నాయకులు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన సేవలు కొనసాగించేలాగా జీవించాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకులు వెంకటప్ప, లచ్చి, టీడీపీ మండల ప్రదాన కార్యదర్శి గుండా శివయ్య, మండల టీడీపీ నాయకులు జయప్రకాష్ గౌడ్, పుట్టానరేష్, కలగళ్ల అంజింగౌడ్, ఇప్పేరు దేవరాజ్, నాగిరెడ్డిపల్లి హరి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ నేత ఖరీమ్ మృతి పట్ల అనంత సంతాపం

అనంతపురం సిటీ, మే 12 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఖరీమ్ మృతి పట్ల వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీకి చెందిన మైనార్టీ నాయకుడు ఖరీమ్ సోమవారం గుండె పోటుతో మృతి చెం దాడు. విషయం తెలుసు కున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి రాజీవ్‌కాలనీకి వెళ్లి ఖరీమ్ మృతదేహ్యానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టత కోసం ఖరీమ్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతతోపాటు సర్పంచు ఆశాబి, వైసిపి నేతలు హుస్సేన్, అంజి, దౌలా, రహీం తదితరులు ఖరీమ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వైసిపి నేత ఖరీమ్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న అనంత

లోలూరు క్రాస్ నుంచిమదిరేపల్లి వరకు రహదారి ఏర్పాటు చేయండి - డివిజనల్ డివిఎంసి మెంబర్ బండారు కుళ్లాయప్ప

శింగనమల, మే 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని లోలూరు క్రాస్ నుంచి మదిరేపల్లి గ్రామం వరకు రహదారిని ఏర్పాటు చేయాలని సోమవారం గార్లదిన్నె మండలకేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు డివిఎంసి మెంబర్ బండారు కుళ్లా యప్ప వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోలూరు గ్రామం నుంచి గార్లదిన్నె మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ స్కూల్‌కు విద్యార్థులు ప్రతిరోజు వెళ్లి రావడానికి గుంతలు పడిన రోడ్డులో చాలా ఇబ్బందులు పడుతున్నారని, తరచూ వాహన దారులు కిందపడి ప్రమాదాలకు

04ATP12_04ATP12.qxd 12-05-2025 PM 11:13 Page 1

ఆర్డిటిని కాపాడడంలో మా పాత్ర తప్పక ఉంటుంది

- రిలే నిరాహార దీక్షలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త

సుదీర్ఘ కాలం పాటు పేద ప్రజలకు సేవలు చేసిన ఆర్డిటిని కాపాడు కోవడంలో మా పాత్ర కూడా తప్పక ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ఆర్డిటికి విదేశాల నుండి నిధులు నిలుపుదలను నిరసిస్తూ అఖిలపక్ష కమిటీ జేఏసీ కన్వీనర్ సాకే హరి ఆధ్వర్యంలో ఎనిమిదో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలకు జిల్లా కలెక్టర్ విచ్చేసి కన్వీనర్ సాకే హరికు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరిమింపజేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నత కోసం పనిచేసిన ఆర్డిటిని మెజార్టీ ప్రజలు కావాలని కోరుకోవడంలో తప్పు లేదన్నారు. గతంలో ఆర్డిటి పేద ప్రజలకు సేవలందించిందో అదే తరహాలో కొనసాగడానికి ఈమధ్య ముఖ్యమంత్రి పర్యటనలో ఇదే విషయం తెలియ జేశానని అలాగే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అఖిలపక్ష కమిటీ జేఏసీ నాయకులు కేపీ రాజు.కోట్ల గంగాధర్. కృష్ణారెడ్డి. ఓబులేసు. సుగామంచి శ్రీనివాసులు. టీపి రామన్నలు మాట్లాడు తూ..జిల్లా కలెక్టర్ పై నమ్మకముందని ఆర్డిటి ఎటువంటి అడ్డంకులు ఆంక్షలు లేకుండా చేస్తూ తిరిగి ప్రజలకు అన్ని రకాల సేవలు కొనసాగించే విధంగా చొరవ చూపుతామన్న కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. లేనిపక్షంలో సేవ్ ఆర్డీటీ ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలని అంశంపై అన్ని రాజకీయ వామపక్ష పార్టీలను కుల, ప్రజా సంఘాలను అభ్యుదయ, ప్రజా సామికవాదులను ఆర్డిటి శ్రేయోబిలాషులను ఐక్యం చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తా మన్నారు. దీక్షలకు మద్దతుగా జిల్లా రచయితల సంఘం. కొత్తపల్లి సురేష్‌బాబు. డిస్కవరీ అనిల్, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్ నారాయణనాయక్, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి బండారు కుళ్లాయప్ప, ఎమ్మార్పీఎస్ తూము చెర్ల నరసింహులు, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి షఫీ, సమాచార హక్కు చట్టం ఒన్నూరప్ప, హరినాథ్‌రెడ్డి, ఐసా వేమన, భూ పోరాటాల ఉద్యమ నాయకుడు గోపా లక్ష్మన్న, కళాకారులు తరిమెల రాజు బృందం తదితర సం ఘాల నాయకులు పాల్గొన్నారు.

దీక్షను విరమింప జేస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

టిడిపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం

పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కాలువ సూచన

రాయదుర్గం, మే 12 (ప్రభాతవార్త):

తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్ఠ పర్చటానికి మీ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఆపార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుటుంబ సాధికార సారథుల ఎంపిక ప్రక్రియ వంద శాతం పూర్తి అవ్వడానికి సహకరించిన సభ్యులందరిని అభినందించారు. బూత్ స్థాయి నుండి వివిధ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉందని గుర్తుచేశారు. మండల స్థాయి కమిటీలు కూడా త్వరలో చేస్తామన్నారు. నాయకులు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా వారివారి స్థాయిల్లో సభ్యుల అభిప్రాయాలు తీసుకోవా లన్నారు. కమిటీల నియామక ప్రక్రియ పూర్తి కాగానే నియోజకవర్గ స్థాయిలో పార్టీ మినీ మహానాడు నిర్వహించుకోవాల్సి ఉంటుందని తెలియచేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలను సూచించారు. పించన్ రు. 3వేలకు పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపి ణీపై ప్రచారం చేయాలన్నారు. త్వరలో పక్కా ఇంటి నిర్మాణాలు, కొత్త రేషన్ కార్డుల జారీ తో పాటు స్థానికంగా చేపట్టిన హెచ్చేల్సి ఆధునీకరణ పనులు, కనీస మద్దతు ధరపై ప్రత్యేక కేంద్రాల ద్వారా ధాన్యం, కంది, జొన్న పంట దిగుబ డుల సేకరణ తదితర అంశాలను జనాల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, హనుమంత్ రెడ్డి, లాలేప్ప, గిరిమల్లప్ప, బండి కృష్ణ మూర్తి, నాటకశాల హనుమంతు, బంగి శంకర్, క్లస్టరులు ఆనంద రాజ్, పాటిల్ మోహన్‌రెడ్డి, మారుతీ, ఇనాయత్, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు.

కమనీయం లక్ష్మి నరసింహ కళ్యాణం

జయంతి ఉత్సవాల్లో భాగంగా వైభవంగా కళ్యాణోత్సవం

రాయదుర్గం, మే 12 (ప్రభాతవార్త):

రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్స వాల్లో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం అత్యంత కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామమూర్తి స్వా మీజీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం స్వా మి వేద పండితులు హరిప్రసాద్ భరద్వాజ్ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలం కరణ, నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం 11 గంటలకు మేళ తాళాలు భాజా భజంత్రీలు మధ్య వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం కళ్యాణో త్సవం అనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాద్ వినియోగం భావించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామ్మూర్తి స్వామీజీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆలయ సాంప్రదాయం ప్రకారం సల్వా కప్పి పూలమాలవేసి సన్మానించారు ప్రసాద్ నైవేద్యాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి.ఎన్. తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, కోశాధికారులు ఎస్సారెస్ సత్యనారాయణ, జిఎం నరసింహులు, అకౌంటెంట్ మెడబలం వెంకటేశులు, సభ్యులు రామ్ రెడ్డి, గుర్నాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి , పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ప్రభుత్వ విప్ ల కాల్వ శ్రీనివాసులు సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అంగరంగ వైభవంగా గోవు, శేషవాహనోత్సవాలు

- శ్రీదేవి, భూదేవి సమేతుడై ఊరేగిన నారసింహుడు - లక్ష్మినరసింహస్వామి వారికి విశేష పూజలు

శ్రీదేవి, భూదేవి సమేతుడై గోవాహనంపై ఊరేగుతున్న నారసింహుడు

శేషవాహనోత్సవం జరుగుతున్న దృశ్యం

శ్రీదేవి భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీదేవి భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెన్నహోబిళంలో జరుగుతున్న లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి సోమవారం ఉదయం గోవాహనోత్సవ ం, సాయంత్రం శేష వాహనోత్సవం కన్నుల పండువగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రధాన ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలు మంగళవా యిద్యాల మధ్య కొండ క్రిందకు తీసుకువచ్చి గోవు, శేష వాహనాల్లో కొలువుదీర్చి ప్రధాన ఆలయం చుట్టూ ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ మొదలు మహాభిషేకం, అలంకరణ, బలిహరణ మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆలయ అర్చకులు ద్వారకనాథాచార్యులు, ఎం.బాలాజీచార్, గుండుస్వామి, వాసుస్వామి, సత్యనారాయణస్వామి, ఉత్సవ ఉభయ దాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీరుల త్యాగాలను మరువలేం - ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్

కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి

అనంతపురం వైద్యం మే 12 ప్రభాతవార్త

దేశ రక్షణలో అసువులు బాసిన వీరుల త్యాగాలను మరువలేమని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సుపరిండెండెంట్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డిలు అన్నారు పాకిస్తాన్ కాల్పులలో మరణించిన అగ్ని వీర్ మురళి నాయక్ ఇతర సైనికుల సంతాపకంగా ప్రభుత్వ సర్వ జన వైద్యశాలలో లక్ష్మీ రక్తదాతల సంస్థతో కలిసి మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ రక్తదాన శిబిరంలో తొలుత డిప్యూటీ ఆర్ ఎం ఓ హేమ లత రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు అనంతరం 100 మంది కి పైగా యువకులు రక్తదానం చేశారు. దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను పోషించాలని, రక్తదానంతో ఎందరికో ప్రాణా దానం చేయొ చ్చని ఈ సందర్భంగా పలు వురు వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు, డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ, డాక్టర్ రామకృష్ణ, ఓం నాథ్, గీత, మహేష్, ఎర్రి స్వామి, కామేష్, సిస్టర్ సుజాత, పవన్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

(రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆసు పత్రి సూపరిండెంట్ కె ఎస్ ఎస్ వెంక టేశ్వరరావు అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డిలు

శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న మంత్రి

-కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించిన పయ్యావుల కేశవ్

-స్వామి, అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించి సత్కరించిన అధికారులు

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త

నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో కొలువైన భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారిని సోమవారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు మంత్రి పయ్యావుల కేశవ్ దంపతులకు తీర్థ ప్రసాదాలు, స్వామి, అమ్మవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు.

మంత్రి పయ్యావుల కేశవ్ దంపతులకు తీర్థ ప్రసాదాలు, స్వామి, అమ్మవారి చిత్రపటాన్ని అందిస్తున్న అర్చకులు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీదే

టిడిపి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

అమడగూరు, మే 12 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిలు పేర్కొన్నారు. అమడగూరు మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లె బాధ్యత టీడీపీ కార్యకర్తలపై ఉందన్నారు. ఆమడగూరు టీడీపీ కమిటీ ఎంపికపై కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి ఎన్నికల కమిటీ లో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిపార్టీ గెలుపుకు సాయ శక్తుల పని చేయాలని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. పార్టీకి పనిచేయని వారిని కమిటీలో దూరం పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. టిడిపి కార్యకర్తలకు సభ్యత్వం ఉంటే ప్రమాద వశాత్తు మరణిస్తే 5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. పార్టీలో పదవులు కావాలన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలన్న సభ్యత్వం తప్పనిసరి అని గుర్తు చేశారు. పార్టీకి పనిచేసిన వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఇస్తామని పేర్కొన్నారు. పదవులు తీసుకున్న కార్యకర్తలు టిడిపి బలోపేతానికి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమడగూరు టిడిపి మండల కన్వీనర్లు గోపాల్‌రెడ్డి,జయ చంద్ర ,వలిపి శ్రీనివాసులు, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ ,మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కృష్ణ మూర్తి , ఎల్ఐసి నరసిం హులు ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ ,టిడిపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజారెడ్డి, గోవిం దు, నాయుడు ,నాగేం ద్ర రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు చీకు రేవులపల్లి రాజు, భాస్కర్ రెడ్డి చినగాం పల్లి శంకర్ నాయుడు, అమడ ంగురు దొన కొండ రవణప్ప, తు మ్ముల ఆర్ఎంపీ డాక్టర్ శ్రీనివాసులు గుండు వారిపల్లి విశ్వనాథ్ రెడ్డి, కొట్టి వారి పల్లి ఉత్తప్ప, పులు కుంటివారి పల్లి ఆంజ నేయులు, మహమ్మదాబాద్ డైరీ శ్రీనివాసులు, కసంద్రం రోహిత్ రెడ్డి, నంజప్ప, బోడెప్ప అలియాస్ వెంకట రమణ, వలీపు కిష్టప్ప, బొట్టు సుధాకర, రెడ్డప్ప, పేరవాండ్లపల్లి ఆంజనేయులు, రంగప్ప, గుడ్ల సోము, అంజి, నారాయణ స్వామి, సిద్దు, బైరెశెట్టి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు, కార్యకర్తలతో మాటాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె

అవిశ్వాసం పెట్టి అభాసు పాలైన టీడీపీ - వైసీపీ ఇన్చార్జి, వైస్ చైర్మన్ ఎద్దేవా

హిందూపురం మే 12 ప్రభాతవార్త

తమ పార్టీకి చెందిన వైస్ చైర్మన్ జబీవుల్లాను అవిశ్వాసం పెట్టి పదవి నుంచి దించాలని చేసిన తెలుగుదేశం పార్టీ ప్రయత్నాలు అభాసపాల య్యాయని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి ఎద్దేవా చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశా రు. ఆమె మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో కుట్రలు పన్ని టిడిపి ఆ పదవిని తీసుకుందని ఎల్లకాలం పరిస్థితి ఒకేలా ఉండదని అందుకే వైస్ చైర్మన్ విషయంలో టిడిపి కి చెక్ పెట్టామని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇకనైనా నీచ రాజకీయాలు టిడిపి మాను కోవాలని హితవు చెప్పారు. వైస్ చైర్మన్ జబివుల్లా మాట్లాడుతూ పార్టీ కన్న తల్లి లాంటిది అని చెప్పే ఎమ్మెల్యే బాల కృష్ణ వైసీపీ కౌన్సిలర్లను ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నించారు. సంతల్లో పశువుల్లా కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి రహిత పాలన అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. తో పార్టీ అధినేత వైఎస్ జగన్ స్ఫూర్తితో పనిచేస్తున్నామని అన్నారు. తనకు అండగా నిలిచిన పార్టీ కౌన్సిలర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వెంకట నాగేంద్రబాబు, షాజియా భాను, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్చార్జి దీపిక

వైభవంగా సంగమేశ్వర స్వామి రథోత్సవం

చంద్రబాబు కు ప్రజా దీవెనలు ఉండాలని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.

సంగమేశ్వర రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్త చెరువు: మే 12 ప్రభాతవార్త.

శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కనుల పండుగ లా సంగమేశ్వర స్వామి రథోత్సవాన్ని ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ 2047 స్వర్ణాంధ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజా దీవెనలు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలో సంగమేశ్వర స్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా సోమ వారం ఉదయం 11:30 గంటలకి వైభవంగా రథోత్సవం కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు నిర్వహించారు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ముందుగా కంది కేరి వంశస్థులు శ్రీ సంగమేశ్వర స్వామి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించబడిన పల్లకీలో మంగళ వాయిద్యాలు మేళ తాళాలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించబడిన పల్లకిలో తీసుకువెళ్లి రథం మీద ఉంచి వైభవ పే తంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు హర హర మహాదేవ శంభో శంకర అంటూ రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లు గా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర హాజరయ్యారు .ముందుగా సంగమేశ్వర స్వామి ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు సాయి నాథ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు సంఘమేశ్వర స్వామి రథోత్సవం మడుగు తెరు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంగమేశ్వరుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే దేశానికి నిదర్శనమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుం దని తెలిపారు. సంగమేశ్వర రథోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులకు అన్నప్రసాదాలు పానకాలు మజ్జిగ వాటర్ ప్యాకెట్లు మంచినీళ్లు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ ,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీ నారాయణ మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, బండ్లపల్లి రాజు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వర స్వామి కి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.

నిరుద్యోగ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

నేడు పెనుకొండలో మెగా జాబ్ మేళామంత్రి సవిత

పెనుకొండ మే 12 ప్రభాతవార్త

నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రబీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. పట్టణములోని లోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందన్నారు. జాబ్ మేళాలో 60 కంపెనీలో పాల్గొని దాదాపు2000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలి పారు. మెగా జాబ్ మేళా లో టెక్ మహీంద్రా క్యాప్ జెమినీ హుండాయ్ మోటార్స్, టాటా ఎలక్ట్రానిక్స్ జే వై సాఫ్ట్వేర్ సొల్యూషన్, ఫ్లిప్ కార్ట్, హెటేరో డ్రగ్స్, విప్రో, జెన్ ప్యాక్ టెక్ విష్ సాఫ్ట్వేర, డాక్టర్స్ రెడ్డిస్,, కియా మోటార్స్, ముతూట్ ఫైనాన్స్, గ్రీన్ టెక్ టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ, అమర్ రాజ్ అగ్లీ ఏర్పోర్ట్ సర్వీసెస్ లాంటి 50 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరు ద్యోగ యువతీ, యువకులు విద్యార్హ తలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొ మా, బి. ఫార్మసీ /ఎం ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ, ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,మెగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని మంత్రి సవిత తెలిపారు.

మాట్లాడుతున్న మంత్రి సవిత

కూటమి ప్రభుత్వం వచ్చాకే గ్రామాల అభివృద్ధి కనిపిస్తోంది..పరిటాల సునీత

- రామగిరి మండలంలో రూ.2కోట్ల నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

- గంగంపల్లి, గంగంపల్లి తండా, వెంకటాపురంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ప్రారంభం

రామగిరి, మే 12 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చాకే గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలో ఆమె సోమవారం 2కోట్లతో నిర్మించిన పలు నిర్మాణాలను ప్రారంభించారు. ముందుగా గంగంపల్లి తండాలో 50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. గంగంపల్లి నుంచి దుర్గమ్మ దేవస్థానం వరకు కోటి నిధులతో ఏర్పాటు చేసిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో 50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. నసనకోట పంచాయతీ పరిధిలో కొలువై ఉన్న దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదివరకు జరుగుతున్న నేపథ్యంలో పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పను లు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పూర్త వుతు న్నాయన్నారు. గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీల సమస్య లేకుండా చేస్తున్నామ న్నారు. గత ఐదేళ్లలో శంకుస్థాపన చేసిన పనులు కూడా ముందుకు కదలలేదని విమర్శలు చేశారు. నసనకోట దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు చాలా ఏళ్ల తర్వాత జరుగుతుండటంతో గ్రామస్తుల కోరిక మ